రోహిణీ పిక్చర్సు వారి

99



# సత్యమేజయము

డైరెక్టరు H. M. రెడ్డి

30-1-53

K. P. P. V. Z. A.

# తారాగణం

★

దొంగ ... యల్. వి. ప్రసాద్

స్వామి ... యస్. పి.

రాజు ... డి. సదాశివరావు

దివాన్ ... వి. కోటీశ్వరరావు

శెట్టి ... కె. వి. సుబ్బారావు

కొత్వాల్ ... బొండాం

రామ్ ... జంటూన్

రహీమ్ ... సీతారాం

వెంకన్న ... శివరాం

ధర్మయ్య ... ఎ. యల్. న

న్యాయవాది ... పి. వి. రమణ

ఇంకా : వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణయ్య,
వెంకటావు మొదలైనవారు

రోహిణి................బేబీ రో

లచ్చి..............కుమారి సర

కమల...........తిలకం

మంజువాణి...శాంతాబాయి

నాగరత్నం...వామేశ్వరి

కైరమ్మ...సుబ్బులు

# "సత్యమే జయమ్"

కథాసంగ్రహము.

దొంగ,—మహారాజా దొంగ,—గజ దొంగ,—సత్యపుర సంస్థానంలో పోలీసుల్ని, పౌరుల్ని, హడలగొడ్తూ దొరకకుండా తిరుగుతున్నాడు. పట్టుకున్న వారికి అయిదువేల రూపాయల బహుమానమని ప్రకటించారు. పోలీసులు. దొరకుతాడా ఆ దొంగ? ప్రజలంతా వచ్చి మొరపెట్టుకున్నారు. ప్రభువుతో. పోలీసు బందోబస్తు జాస్తీ అయింది.

ఇట్లా వుండగా సత్యపుర సంస్థానంకు ఒక స్వామి దయచేశారు. ఆయనవాదంతా గమ్మత్తుతత్వం. అదొక మాదిరి బోధ. జ్ఞానోపదేశం చేసిన వారినుండి, మంత్రోపదేశం పొందినవారినుండి అయినేమీ పరిగ్రహించడు. సర్వసంగ పరిత్యాగి ఆ యోగి. గురుదక్షిణగా ఏదైనా దుర్గుణం వదిలి పెట్టానని ప్రమాణంచేసి నిష్ఠతో నియమం పాటిస్తే మానవుడు తప్పక జయసిద్ధి పొందుతాడనే స్వామి ప్రబోధం విని అందరూ ఆయన శిష్యులవుతున్నారు. పెద్దిశెట్టి, పేరుబడ్డ షావుకారు. నాలుగో పెళ్ళి పెళ్ళాం నాగరత్నంతో సంతానానికి ఉబలాటపడిపోతున్నాడు. కానీ ప్రయోజనం లేక పోయింది. స్వామి మహాత్తు విని ఆశ్రయించాడు. స్వామి విభూతి అనుగ్రహించి అతనిలోని ఒక దౌర్బల్యం వదిలివేయమని కోరాడు. హెచ్చులు కట్టడం తగ్గించడానికి ప్రమాణం చేశాడు. అరిగి బాకీజమకట్టడానికి రైతు ధర్మయ్యని పీడించి వడ్డీఅంతా వసూలు చేశాడు. స్వామిమాట వ దోషం తగలుతుందని శాపంపెట్టి మరీ చక్కాపోయాడు ధర్మయ్య. లకు, జపాలకు, పాపాలకు ఝడిసేవాడు కాదు కోమటి బిడ్డ.

"స్వామి మాటతప్పద్దు మొఱ్ఱో" అని మొత్తుకుంది శెట్టి యిల్లాలు ం. అర్ధ రాత్రి కాగానే వచ్చాడు దొంగ. హడల గొట్టి శెట్టి మంతా ఖాళీచేశాడు.

పోలీసుల్ని తప్పించుకునేందుకు స్వామి ఆహ్వానోత్సవంలో కలిసి ల్లకీ మోసుకుంటూ రాజమందిరంలోకి వెళ్ళిపోయాడు. సభలో జావాణి కూతురు కమల నృత్యం చేస్తోంది. ఆమె నృత్యం, గానా ముగ్ధుడై పోయాడు దొంగ. దివాన్ మరోకమెట్టు పైకి

పోయాడు. మంజువాణి తమ్ముడు వెంకన్నను చాటుకుపిలిచి కన్నెరికానికి ఏర్పాటు చేయమని కోర్తాడు.

స్వామి ప్రతిజీవియందును చైతన్యశక్తి గలదనియు, మానవులు ఏదైనా ఒకనియమంతో హరిశ్చంద్ర, రుక్మాంగదులు మల్లే కార్యసిద్ధులు కాగలరని యుపన్యశిస్తూ, ఒక దొంగ నుదహరణగా చెప్తాడు. కమల నృత్యంచూస్తూ తనువునే మర్చిపోయిన దొంగ, 'గుమ్మడికాయల దొంగంటే భుజాలుతడుముకున్నట్లు' భయపడి పలాయన మంత్రం పఠిస్తాడు.

ఇంటికి చేరిన దొంగకు మనస్థిమితముండదు. తన ఆచోకీ స్వామికి తెలిసిందని హడలిపోతాడు. స్వామిని మట్టుబెట్టుటంతప్ప మరొక ఉపాయం లేదనుకుని ఆ రాత్రి తిరిగి స్వామి ఆశ్రమం చేర్తాడు. అదేసమయానికి దివాకర్‌తో స్వామి తన ఆశ్రమం చేసుకుంటాడు.

వ్యభిచారం వదిలేయడానికి ప్రమాణం చేస్తాడు దివాకర్. కమల వచ్చి స్వామిఉపదేశంపొంది కులవృత్తి వదిలి, పెండ్లి చేసుకుంటానని ప్రమాణంచేసి పోతుంది. ఇదంతా చాటుగా వుండి చూస్తూవున్న దొంగ, సమయం దొరికిందని స్వామిని చంపటానికి ప్రయత్నిస్తాడు. పెద్దరాయి వకటి యెత్తి స్వామిని చంపాలనే ప్రయత్నంలో పెనుబాములొకటి చుట్టుకుంటుందతని చేతుల్ని, కాలసర్పం చేత కాటుబొంది కెవ్వున అరుస్తాడు దొంగ. స్వామి మేల్కొని వచ్చి దొంగను ఓదార్చి, తనమహత్ చే బాధను పోగొట్తాడు. దొంగలో పరివర్తనం కలుగుతుంది క్షమాభిక్ష వేడుతూ స్వామి పాదాల మీదపడిపోతాడు. దొంగ 'అబద్ధ మాడనని' ప్రమాణం చేస్తాడు. 'ఎన్ని కష్టములొచ్చినా సత్యదీక్ష నిల్పుకుంటా' ననిపనిపల్కి 'సత్యమే జయం' అంటూ బయల్దేర్తాడు.

మంజువాణి వెంకన్న లిద్దరు మహాప్రయత్నాలు చేస్తారు కమల్ని దివాకర్‌కు తారుద్దామని! కాని కమల స్వామికిచ్చిన మాట తప్పనని భీష్మించుకు కూర్చుంటుంది. ఇంవిధిలేక మాయోపాయం పన్నుతారు అప్పాతమ్ము ళ్లిద్దరూనూ.

దొంగ కన్నానికని ఆయింట్లో జొరపడి కమలనుచూసి తెల్లబోయి మంచం క్రింద దాగుంటాడు.

కమల ఆనందంగా వున్న సమయం కనిపెట్టి, మంజువాణి, వెంకన్నలు దివాకర్‌ని పరివేశపెట్టి చల్లగా గదులోకి తోసి తలుపు వేస్తారు. పెద్దపులిని చూసినట్లు భయం చెంది హడలిపోతుంది కమల, బలవంతంగా అనుభవిద్దామని పూనుకుంటాడు దివాకర్. కమల సహాయానికై అరుస్తుంది. మంచం క్రిందనే దాగుకొనివున్న దొంగ పైకివచ్చి దివాకర్‌ని సున్నంలోకి ఎముక లేకుండా కొడతాడు. ప్రాణావశిష్టుడైన దివాకర్ పరారీయవుతాడు.

'లచ్చిందేవిలాంటి పిల్ల వద్దు పొమ్మంటూంటే యినక కన్నెరికం చేపిత్తావుటే? నీకు డబ్బు కావాలంటె, యిదిగో తీస్కో' అని వస్తువులు, సొమ్ము బోగందాని మొహాన్ని కొట్టి వెళ్లిపోతాడు దొంగ.

పారిపోయిన దివాకర్ పోలీసుసిబ్బందితో వచ్చి దొంగను బంధించి తీసుకుపోతాడు.

మానరక్షకుడైన దొంగ తనవల్ల ఆపదలోపడిపోయాడు గదా అని కమల మనస్సు క్షోభించిపోతుంది. అతనిని చూడడానికి జైలు దగ్గరకు పోతుంది.

'దొంగను' అని సత్యం చెప్పేవరకు కొరడాలతో చావగొడతారు. జైల్లో ఆ నిరపరాధిని. కమల వచ్చి కొత్వాల్‌ని ప్రార్థిస్తుంది. అతడేమీ చలించడు. కమల దివాకర్ యింటికిపోయి అతని కాళ్లమీద పడి దొంగను విడుదల చేయమని ప్రార్థిస్తుంది. కోరిన కాంతపొందు లభించక పోవటం, పైగా ఆమెయెదురు కుండా దొంగచేత తను తన్నులు తినటం తల్చుకుని మండిపోతూవున్న దివాకర్, ఆమెయే వచ్చి, ఆ దొంగనే నిరపరాధియని వాదించటం చూసి, యింకా తారాజువ్వలాగ లేచిపోతాడు. నానాదుర్భాషలు ఆడి ఆమెను పంపివేస్తాడు.

జైలుదగ్గిర కాపలావున్న రాం రహీమ్‌లు (హిందూ ముస్లిమ్) తగువులాటలో పడిపోయి దొంగకు పారిపోయే అవకాశం యిస్తాడు. ఉడాయించిన దొంగ తిన్నగా స్వామిదగ్గరకు పోయి ప్రమాణ ఫలితంగా తను పడ్డ పాట్లు చెప్పుకుంటాడు. ప్రమాణం తప్పటానికి వీల్లేదు. స్వామి ప్రమాణం వాపసు తీసుకోడు. విధిలేక మాట నిలకడ మీదనే వుంటానని వెళ్లిపోతాడు.

దొంగను వెతుక్కుంటూ కొత్వాల్ మంజువాణి యింటికి వస్తే దొంగ పారిపోయాడని కమల తెలుసుకుని బ్రహ్మానంద భరితు పోతుంది. మంజువాణి వెంకన్నలు, కులవృత్తి కంగీకరించని కమ లాభంలేదని కోపంతో యిల్లు వెళ్లగొట్టారు, పిల్ల రోహిణికూడా ఆ వెంట పడ్తుంది.

దిక్కు మొక్కు లేక అల్లాడుతూన్న కమలా, రోహిణుల ని దొంగ మేనకోడలు లచ్చి కాపాడి తమగుడిసె చేరుస్తుంది. దొంగ క పూర్వమే గైరమ్మతో సంబంధంవుంది. కమలను చూసి సవితి యెక్కడ తటస్థమౌతుందోనని గైరమ్మ గందరగోళం చెయ్యబోత దొంగ దాన్ని గెంటేస్తాడు.

సంస్థానంలో దొంగని పట్టుకునే వాళ్లేలేరని మహారాజు స్వయ మారువేషంలో బయల్దేరుతారు.

గుడ్డిభిక్షకుని వేషంలోవున్న మహారాజు దార్లో తటస్థ దొంగతో స్నేహంచేస్తాడు. రాజభవనానికే దొంగతనానికి పోతూన దొంగ చెప్తాడు. గుడ్డివాణ్ణి కోటబయట పెట్టి తను రాజాంతఃపురం శించి, అమూల్యమైన వజ్రాల్ని దొంగిలిస్తాడు. నాలుగు వజ్రాలుం ప్పటికీ తాను, గుడ్డివాడితో చేసుకున్న వాటా పద్ధతికి సరిపడన ఒకటి వదిలేసి మూడు వజ్రాలు మాత్రి సంగ్రహించి ఒకవాటా స్నే డికిచ్చి రెండువాటాలు తను తీసుకుంటాడు. ఇదంతా కళ్లారాజూ యున్న మాయాభిక్షుకుడు దొంగసత్యసంధతకు లోలోపల్నే ఆనంద యుంటాడు.

•

మహారాజుభవనంలో చోరీయని కేకలు పెట్టగానే పరివారమ వెదుకుతూవుంటారు. యథాప్రకారంగా యేమీ యెరగనట్లు వచ్చి గారు అందర్నీ పరిశీలిస్తూయుంటాడు. దివాన్ కూడావచ్చి పోయినవి లేమాయని వెతుకుతూ, కనబడిన ఒక్క వజ్రాన్ని తను కాజేసి, పోయినాయని చెప్తాడు. యిదంతా గమనిస్తూయున్న రాజు తలూపి కుంటాడు.

మరునాడు సంకేత ప్రకారం భిక్షుకుడు, దొంగ కలుసుకుంటారు. హారాజు పన్నిన మాయోపాయంవల్ల పోలీసులకు దొంగ ఆచూకీ తెలు ంది. కుటుంబ సహితంగా దొరికిపోతాడు దొంగ. కోర్టులో కేసు విచా ణ. దొంగ నేరాలన్నీ ఋజువౌతాయి. కాని శాల్గువజాగ్రిలు దొంగిలించి ట్లారోపింపబడిన నేరానికిమాత్రం దొంగ ఒప్పుకోడు. కాని న్యాయశాస్త్రం ధికారుల హస్తగతం. ధర్మపీఠమలంకరించిన దివాన్ శిక్షాస్మృతిని తన సనంలో వుంచుకుని, దొంగకు, భిక్షుకునికి ఉరిశిక్ష విధించాడు.

జైలులో దిక్కులేని ~~కుటుంబా~~నికై అల్లాడిపోతాడు దొంగ హితుడనేకవిధాల అబద్ధమాడమని బోధిస్తాడు. కాని స్వామికిచ్చిన మాణం తప్పనంటాడు దొంగ. ప్రక్క కొట్లో బంధింప బడివున్న కమలను లాత్కరించ బోతాడు మోహాంధుడైన దివాన్.

శృతిమించి రాగాన్ని బడుతూన్న దివాన్ ప్రవర్తన నింక అరి ట్టాలని మహారాజు జైల్లో నిజరూపం ప్రదర్శిస్తాడు—గుడ్డి భిక్షుకుడు, హారాజేనని తెలుసుకున్న దివాన్ మొఖాన్ని రక్తపుచుక్కైనా వుండదు.

దొంగ కుటుంబ సహితంగా వదలబడ్తాడు, లచ్చి, రోహిణి, లా, దొంగల పునస్సమాగమం, ఘరానాగా తిరుగుతూ, పైకి 'శివోహం- హం' అంటూ లోపల కొంపలుకాల్చే విషబుద్ధియైన దివాన్ పద ష్టుడై, గాడిద మీద ఊరేగింప బడ్తాడు.

మహారాజు, స్వామి సన్నిధిని, కమలా దొంగలకు వివాహంచేస్తాడు. కష్టాల్లోనైనా పట్టిన పట్టువిడువక, చేసిన ప్రమాణం తప్పక, సత్య టూని, చివరకు, శాంతిను, ఐశ్వర్య భోగాల్ని, రాజాభిమానాన్ని మి ఆశీర్వాదాన్ని పొందేడు దొంగ—కాదు. దొర.

'సత్యమే జయమ్'

—o—

# "స త్యే వే జ య మ్"

—: పాటలు :—

## స్వామి : భక్తులు (పాట)

రామకృష్ణ గోవిందా
మురళీ ముకుందా ॥రా॥
కరుణాలవాలా । ఇందిరాలోలా ॥రా॥
వేదాంతవిహారా । రామకృష్ణ గోవింద॥
రామకృష్ణ గోవింద । రామకృష్ణ గోవింద
సుమధుర నామా । రాధేశ్యామా ॥రా॥
మార్గ మొక్కటేదైనా
చాలు నిన్ను జేరా
విశ్వరూప । ఆది బీజా । సచ్చిదానంద
పరమార్థ సార । భవతాప హర
నవనీత చోరా । పాహిమాం । పాహి ॥రా॥

## రహీమ్: (పాట)

అల్ల తూహీ । తూహీ । తూహి.
ఇల్ల తూహీ । తూహీ । తూహి. అ॥

సాకీ:—దర్మరాజ్ తమ్ముడు । కుంబకర్ణుడ్
దమయంతిక్ । తీస్కు యెల్లి॥
లంకామె పెట్టే తల్కి ।
హన్ మంతుడికి । కోపంవచ్చి
పాతాళ లోకంమె ॥ యెగిరి
భెమ్మ । ముక్కుపట్కు లాగేతల్కి

పాట:—బెమ్మకు మూడే ముఖాలైనాయ్ బాబు
బెమ్మకు । మూడే ముఖాల్ ।
బెమ్మకు మూడేముఖాల్ ॥బె॥ అల్ల॥

## కమల:—(నృత్యం పాట)

నీ గీతముతో - సంగీతముతో - వనమాలి-ఈ
జగమఖిలా నర్తన మాడె॥
ఝుమ - ఝుమ - ఝుమ. ఝుమ
తుమ్మెద నాదతో - నర్తించె యమునాతీరం
ఘుమ - ఘుమ - మసె సుమ
పరిమళములతో । యమునానదితీరం.
మధువనిని కోయిల కూసె - కో - కో.
సుమడోల నూయెలలూగే - ఆలీ.
నా తనువు పులకిత మాయె
నా మనసు తన్మయ మాయె
అవశమై చరణము లాడే ॥నీ॥

## స్వామి : (పాట) భక్తులు.

గోవిందా రామ హరి విఠలే
గోపాల - మ హరి విఠలే ॥గో॥
జ్ఞానము - మౌనము శాంతము సత్యము
ధ్యానము - తపము - మరేమైనా
~~మార్గము లెల్ల నిను చేరుటకే~~
నదులు దధికై జనునటులే ॥గో॥
సుజనుడైన - దుర్జనుడైనా
ఏదైనా ఒక నీమంబైనా
అనుసరించెనా - సంకల్పముతో
తుదినీలో లీనం బేగా ॥గో॥
అంతా నీ సంతానమే, దేవా - అంతర భేదములేల ॥గో॥

రోహిణి, కమల: (పాట)

మాయమయ్యేవురా - మాయమయ్యేవురా -
తలుపు చాటున దాగియున్నావా - దొంగా ॥మా॥

రోహిణి:— నే - నీవు దొరుకుతా ననుకున్నావా॥

కమల:— దుడుకు తనమె మానర కృష్ణా -
గడప దాటకురా - నా-గడప దాటకురా॥
కావలెనంటే ఇయ్యనా నీకు
మీగడ వెన్నా పాలు పెరుగు

రోహిణి:— నీ తనువు మనసు కావాలి॥

కమల:— ఎవ్వరైన గన రవ్వ సేతురు
నవ్వుల పాలౌతావురా - నువ్వు
నవ్వుల పాలౌతావురా - నే
బువ్వ పెట్టి బుగ్గ - ముద్దు పెట్టనా
కవ్వు - కవ్వునా - కేరించనా॥
దుడుకు తనము - మానర కృష్ణా॥
పారిపోయేవురా॥

స్వామి : (పాట)

ధీరుడా విచారమేలా - సత్యవాక్య పాలా ॥ఏలా॥
బాధలే ప్రపంచ లీలా భయం బందనేలా ॥ధీ॥
ఏనిరోధము లేరాని ప్రాణములే పోయిన పోని
మానకు, నీ వ్రత సాధనమే
మార్గమురా చరిత సాధనము॥
మోక్ష లక్ష్మి జేరా ॥ధీ॥

కమల : (పాట)

శోకమేమో - చీకటాయె
దైవమా - కోపమా !
నా పాపమా - కావా - రావేలా !
గుండెలదర - భీతి గదిర !
హా విధీ !

:—దిగులొందకే వగజెందకే !
సహోదరీ శుభావహామా నీజన్మ॥
మాయానాటక మీలోకం !
సుఖదుఃఖపు ఘటనల నేకం ॥మా॥
నిను సృష్టించిన రాజే
మనుపగలేడా !
వేలా - విను నిను నీవే
వంచించు కొకే
శాంతిగనవే - మవనునూరక
లత చెందగనీకే ॥మాయా॥

—దిగులాయె ! మదిలోనా
గమేమో ! యెరుగా -
టులో - మెలగుదాన

—శాంతి గనక— వనితము వీడక
త విధానమె ! మోక్ష మార్గం
యె వేదాంతార్థం ॥మాయా॥

లచ్చి : (పాట)

—చీ సంతోషించవోయి, యీ సొగసు
చు కొందుకు దొరుకదోయీ - యీసొగసు ॥మాచీ॥

రోహిణి:— నేనే కోరకపోతే ఏలానే యీసొగసు
తేనె కోరికపోతే, తీరునా - నా మనసు।

లక్ష్మి:— యిది విరిసిన సంపెంగ
విరిసిన సంపెంగ ॥చూచీ॥
మింటి కెగ బ్రాకుట కిది తంతెన కాదోయి
ఇది కంటికి కనబడి తేను చేబడదోయి.
కూడదు నీ కాకొంటి మనసూ
వెంటాబడకోయి యిది యింధ్రి ధనస్సు ॥చూచీ॥

రోహిణి! (పాట)

నవ్వవా - మావా - కలకల నవ్వవా
మావా - దొంగ మావా - కవ్వన నవ్వవా ॥న॥
అత్తమాటకే అలిగేవా - నా
పక్కకు తిరిగి పలుకావా
అలకా కలకా అవల బెట్టి
మావా నాముఖ మయిన జూచి ॥న॥
నీవూ నామాట వినాలి
పాటవినాలి—ఆట గనాలి
గజ్జలు అందెలు ఘల్లనమ్రోయ
కన్నులు మనసులు చల్లన సేయ
ఆడేను - పాటలు పాడేను ॥న॥

సమాప్తము.